నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 7
ఏప్రిల్ 2026

పాల్వంచ బస్టాండ్ సమస్యలపై చర్యలకు శ్రీకారం

-టిఎస్ఆర్టిసి ఎండీ నాగిరెడ్డి హామీ

-సమస్యలపై పలువురు పట్టణ ప్రముఖుల వినతి

కొత్తగూడెం, ఏప్రిల06(నినాదం):
పాల్వంచ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి త్వరలోనే చర్యలు చేపడతామని తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టీజీఎస్ఆర్టీసి) మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి (ఐపిఎస్) హామీ ఇచ్చారు. బస్టాండ్‌ను స్వయంగా సందర్శించిన ఆయన, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల నుంచి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, "ఫోరం ఫర్ బెటర్ పాల్వంచ" ప్రతినిధి పాటిబండ్ల అభినవ్ ఎండీని మర్యాదపూర్వకంగా కలిసి బస్టాండ్‌లో ఉన్న పార్కింగ్ సమస్యలు, మౌలిక వసతుల లోపాలు తదితర అంశాలపై వినతి పత్రం సమర్పించారు.అలాగే కార్పొరేటర్లు అదుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, సింధు తపస్వి, దంతెబోయిన నరేష్, ధర్మసోత్ నరేష్, కొల్లి శ్రీనివాస్ రావు తదితరులు ఎండీతో నేరుగా చర్చించి, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. వారి వినతిపై స్పందించిన ఎండీ నాగిరెడ్డి, పార్కింగ్‌కు అడ్డంకిగా మారిన ఫెన్సింగ్‌ను వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బస్టాండ్‌లో ఉన్న ఇతర సమస్యలను కూడా సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎండీ స్పందనపై స్థానిక నాయకులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ, బస్టాండ్ అభివృద్ధి దిశగా ఇది ఒక కీలక ముందడుగు అని అభిప్రాయపడ్డారు. త్వరలోనే సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

బట్టల షాపును ప్రారంభించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం) వనపర్తి పట్టణంలోని వల్లబ్ నగర్ లో ఏర్పాటు చేసిన డాజిల్ అఫ్లీజర్ బట్టల షాపును సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ యజమాని కరాటే మహేష్ కు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారంలో దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం షోరూమ్‌లో ఏర్పాటు చేసిన వస్త్రాలను పరిశీలించి, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ శారద, లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ అరుణ మెకానిక్ శ్రీను, రహీం, హేమంత్ ముదిరాజ్, నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

పుష్కర ఘాట్లు నిర్మించండి

-మద్దులపల్లి సర్పంచ్ సరిత

మహదేవపూర్ ఏప్రిల్ 6, (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం మద్దులపల్లి గోదావరి నది వద్ద పుష్కర ఘాట్లు నిర్మించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ర్ కు సర్పంచ్ సరిత వినతి పత్రాన్ని అందజేశారు. గోదావరి తీరాన వెలసిన మల్లన్న దేవాలయ నిర్మాణానికి వచ్చే ఏడాది జూన్ 26 నుండి జులై 6 వరకు జరిగే గోదావరి నది పుష్కరాలకు గోదావరి తీరంలో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాలని ఆమె వినోద్ పత్రం లో వివరించారు. ఆమె వెంటనే సంబంధిత సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె వివరించారు.

ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

- పూలతో ముస్తాబైన దేవాలయం 10 వేల మందికి అన్నప్రసాదం వితరణ



పెబ్బేరు, ఏప్రిల్ 6 (నినాదం):
పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని 12వ వార్డులో ఉన్న స్వయంభూ శ్రీ మిట్ట హనుమాన్ దేవాల యంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగ ణం భక్తజన సందోహంతో కిక్కిరిసింది. జై శ్రీరామ్ నామస్మరణలతో ప్రాంతం మారుమోగింది. మహో త్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని పుష్పాలతో విశేషంగా అలంకరించారు. వేదపండితు ల మంత్రో చ్ఛారణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ వేడుకలకు అధిక సంఖ్య లో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఇదే సందర్భంగా నవగ్రహాల ప్రతిష్ట, శివాలయ నిర్మాణా నికి భూమిపూజ, సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ధ్వజస్తం భంపై ఏకశిలపై 108 సార్లు జై శ్రీరామ నామాలను చెక్కించడం ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచింది. హనుమంతుడి వాహ నంగా ఒంటెను ప్రతిష్టించడం మరో విశేషంగా నిలిచింది. ఈ అంశంపై పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఆలయ నిర్వాహకు లు తెలిపారు. ఈ వేడుకలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. సు మారు 10 వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి పాల్గొన్నారు.

అడ్వాన్స్ మొబిలైజేషన్ నిధులు నిలుపుకోవడానికి ఎమ్మెల్యే ప్రయత్నాలు

-ప్రజాధనం దుర్వినియోగం కట్టడి చేయడానికి హరీష్ రావు పర్యటన

-బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం) : అడ్వాన్స్ మొబిలైజేషన్ నిధులు నిలుపుకోవడానికి ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారని, రూ.1800 కోట్ల ప్రతిపాదనలతో కమిషన్లు కొట్టేయడానికి గొల్ల పల్లి, చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన తీసుకొచ్చారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎ.గట్టు యాదవ్ అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 9న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ సోమవారం శ్రీరంగాపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భం గా గట్టు యాదవ్ మాట్లాడుతూ కె.ఎల్. ఐ ద్వారా గుడిపల్లి రిజర్వాయర్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుద్వారా ఏదుల రిజర్వా యర్ ద్వారా సాగు నీళ్ల సమృద్ధిగా అందించే అవకాశంఉన్నా కేవలం కమీషన్ల కోసం రూ.1800కోట్ల ప్రతిపాదనలతో 1352 ఎకరాల సాగుభూమిని సేకరించి రైతులను నిండా ముంచడానికి ఎమ్మెల్యే ప్రయత్నంచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏదుల రిజర్వాయర్ ద్వారా నల్లగొండకు నీళ్లుతరలించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మాకు అభ్యంతరం లేదని,ప్రత్యామ్నాయ అవ కాశం ఉన్న కమిషన్ల కోసం గొల్లపల్లి, చీర్కపల్లిరిజర్వాయర్ ప్రతిపా దన అడ్డుకుంటామని గట్టు యాదవ్ హెచ్చరించారు. 98రోజులుగా గొల్లపల్లి, చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూరైతులు చేపట్టిన దీక్షకు మద్దతు తెలపడానికి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వస్తున్నారని, వారి పర్యటన విజయవంతం చేయాలని గట్టు యాదవ్‌పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,శంకర్ గౌడ్, రహీమ్, వెంకటస్వామి, పృథ్వీరాజ్, జగన్నాథం నాయుడు, సుదర్శన్‌రెడ్డి, గౌడు నాయక్, జె.పి.పర్వతాలు తదితరులు ఉన్నారు

ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

మహదేవపూర్ ఏప్రిల్ 6, (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా దేవపూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ47 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిం చారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ 1980వ సంవత్స రంలో ఏప్రిల్ ఆర్న స్థాపించబడి అం త్యోదయ లక్ష్యంతో ఏకాత్మత మన వాదం సిద్ధాంతంగా పనిచేస్తూ నేడు ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవత రించిందని అన్నారు. దేశాన్ని 12 సంవత్సరాల పైగా అవినీతి లేని ప్రభు త్వాన్ని నడిపిస్తున్న నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో బిజెపి మొదటి అధ్యక్షుడు అటల్ బిహారి వాజ్ పేయ్ , లాల్ కృష్ణ అద్వానీ స్ఫూర్తితో అంచలంచలుగా ఎదిగి అజయ శక్తిగా నిలిచిందని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు రాజేందర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సాగర్ల రవి, వార్డు సభ్యుడు సున్నారి శ్యాం, కన్నెబోయిన బలయ్య, దడిగెల వెంకటేష్, నాగుల సాయి, కొక్కు రాకేష్, రాజు, అర్జున్, లక్కీ, జనసేన నాయకులు అభినవ్, రాజేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.1,00,116 విరాళం

12వ వార్డ్ కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి

పెబ్బేరు, ఏప్రిల్ 06 (నినాదం):
పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 12వ వార్డులో ఉన్న 200 ఏళ్లనాటి స్వయంభూ శ్రీ విట్ట హనుమాన్ దేవాలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ అభివృద్ధి కోసం 12వ వార్డ్ కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె భక్తి భావాన్ని వ్యక్తం చేస్తూ ఆలయ అభివృద్ధికి సహకరించడం ఆనందంగా ఉందన్నారు. స్వయంభూ హనుమంతుడు భక్తులకు అత్యంత చేరువైన దైవంగా పేరుగాంచిన ఈ ఆలయంలో కోరికలు కోరిన భక్తులకు కోరికలు నెరవేరుతాయనే విశ్వాసం ప్రజల్లో బలంగా ఉంది. దేవాలయానికి విచ్చేసే భక్తుల అనుభవాలను పంచుకుంటూ ఆలయ మహిమను చాటి చెబుతున్నారని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు విరాళాలు అడగకముందే భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందించడం ఈ క్షేత్ర ప్రత్యేకతగా భావిస్తున్నామని ఆలయ అర్చకులు నవీన్ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత నరేంద్ర మోడీదే

-బిజెపి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం) : భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే సొంతమని బిజెపి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ అన్నారు. సోమవారం వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత ఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానంలోకి చేరుకున్నదని చెప్పారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం, బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి గత పార్లమెంటు ఎన్నికల ముందు బిజెపి పార్టీలో చేరిన నన్ను పార్టీ నాయకులు అక్కున చేర్చుకున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో మెంటేపల్లి గ్రామాన్ని బిజెపి అడ్డగా మార్చి ప్రయత్నం జరుగుతున్నదని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, ఉపాధ్యక్షులు రాఘవేంద్రరావు, కోశాధికారి బండారు కుమారస్వామి, అరవింద్ రెడ్డి, ఆగ బోగు కుమార్, భోగిల రామ్మోహన్, దాసరాజుప్రవీణ్, క్రాంతికుమార్, రంగస్వామి గౌడ్, చంద్ర వెంకటేష్, వాకిటిసుదర్శన్, లవ కుమార్ రెడ్డి, రాజేష్ రెడ్డి, సర్వేశ్ గౌడ్, రఘు, మంద సోమన్న, తిరుమలయ్య, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు

అనుమతులు లేకుండానే 'ఇంటర్నేషనల్ స్కూల్'

-ఎనిమిదో తరగతి వరకే పర్మిషన్

-దర్జాగా పదో తరగతి వరకు తరగతుల నిర్వహణ

-సీబీఎస్ఈ అంటూ జనానికి బురిడీ

-కిస్మత్‌పూర్‌లో కార్పొరేట్ పాఠశాల ఇష్టారాజ్యం

రాజేంద్రనగర్ ఏప్రిల్ 6 (నినాదం):
తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూల్స్ ఇష్టారాజ్యంగా పెంచుతున్న ఫీజులను కట్టడి చేసేందుకు నియంత్రణ చర్యలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి. రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మాత్ పూర్ లోని అక్షర ఇంటర్ నేషనల్ పేరుతో పాటశాల నడుపుతున్నారు. ఈ పాఠశాలకు 8వ తరగతి వరకు మాత్రమే అనుమతులు వున్నాయి అని ఎంఈఓ నిరంజన్ తెలిపారు. ఓ వ్యక్తి డి ఈ ఓ కు పిర్యాదు చేశారు. డిఇఓ స్కూల్ కు పర్మిషన్ లేకపోవడంతో ప్రతి రోజు 10,వెల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. స్కూల్ ముందు ఏర్పాటు చేసిన బోర్డు లను తొలగించక పోతే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.ప్రైవేటు పాఠశాలలు దోపిడీకి తెరతీశాయి. యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. సీ బి ఎస్ ఈ పేరుతో అధిక ఫీజు వాసులు చేస్తున్నారు. అనుమతులు లేకుండా సీబీ ఎస్ ఈ, ఇంటర్నేషనల్ స్కూల్ అం టూ పేర్లు పెట్టుకోవడంతో గత శనివారం నుంచి ఒక్కో రోజుకు రూ. పదివేల చొప్పున జరిమానా విధిస్తూ నోటీసులు జారీ చేశారు. అనంతరం 20 రోజుల తర్వాత సరైన రికార్డ్స్ చూపించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని గండిపేట విద్యాశాఖ అధికారి నిరంజన్ తెలియజేశారు. పాఠశాలపై ఎన్నో ఆరోపణలు, ఫిర్యాదులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

గజ సింగవరంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 06 (నినాదం): గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర పునఃప్రతిష్ట శ్రీ సీతారాముల నూతన విగ్రముల ప్రతిష్ట కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు కన్నుల పండగగా జరిగాయి, సోమవారం ఉదయం 9:05 గంటలకు వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది శ్రీ రామలింగేశ్వర ఆంజనేయ పంచాయతన శ్రీ వేంకటేశ్వర ఆలయ నవగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలన్ని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం జరిగింది, అనంతరం పాల్గొన్న భక్తకోటికి తీర్థ ప్రసాదాలు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. శ్రీ కళ్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి వీమల శంకర్ రెడ్డి ఉపసర్పంచ్ భాస్కర్ దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణంలో కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ రావు మాజీ మంత్రి జీవన్ రెడ్డి , డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్ రెడ్డి చీటీ నర్సింగరావు సిరిసిల్ల డిఎస్పి నాగేం ద్ర చారి సీఐ వెంకటేష్ ఎస్సై అనిల్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ కళాచ క్రపాణి. ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి అర్చకులు బుగ్గ కృష్ణ మూర్తి శర్మ నాయకులు దయాకర్ రావు. బాబు వెంకట స్వామి గౌడ్ బండారి బాల్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు,